
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
మంగళవారం 1 అక్టోబరు 2024

చేయూతనిస్తే.. చేతికర్రతో ఏం పని? 7



- జీవిత చరమాంకంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులెందరో
- సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

రాజకీయ రచ్చ!

అభివృద్ధి ఘనతపై కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- ఎమ్మెల్యే నాయిని, మాజీ ఎమ్మెల్యే వినయ్ మధ్య మాటలయుద్ధం
- నయీంనగర్ వంతెన వేదికగా సవాళ్లు, ప్రతి సవాళ్లు
- ఢీ అంటే ఢీ అంటున్న ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు
- మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోలింగ్‌పై ఫైర్
- తెలంగాణ భవన్ వద్ద కొండా అనుచరుల ఆందోళనలు
- ప్రెస్‌మీట్‌లో కన్నీరు పెట్టుకున్న సురేఖ
- హాట్‌హాట్‌గా మారిన ఓరుగల్లు రాజకీయాలు

నయీంనగర్ బ్రిడ్జి వద్ద రణరంగం

- నిర్మాణ ఘనత తమదేనన్న మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్
- ఖండించేందుకు కాంగ్రెస్ నేతల ప్రయత్నం
- ఇరు వర్గాల పరస్పర నినాదాలు, తోపులాట
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు శ్రమించిన పోలీసులు
- పార్టీ ఆఫీసుకు వినయ్‌భాస్కర్, ఇతర నేతల తరలింపు



7

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఓరుగల్లు రాజకీయాలు రచ్చకెక్కుతున్నాయి. అభివృద్ధితోపాటు వ్యక్తిగత విమర్శలపై ఇరరు పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కొద్ది రోజులుగా గత ప్రభుత్వ పాలనలో జరిగిన వరంగల్ నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేస్తున్న విమర్శలకు బీఆర్ఎస్ నేతలు కౌంటర్ ఇచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉద్రిక్తతకు దారితీస్తున్నాయి. హనుమకొండ నయీంనగర్ వంతెన వేదికగా ఇరు పార్టీల నేతల సవాళ్లు, ప్రతి సవాళ్లతో సోమవారం రాజకీయం వేడెక్కింది. మరో వైపు మెదక్ ఎంపీ రఘునందర్‌రావు మంత్రిని పూలదండతో సన్మానించడాన్ని తప్పు పడుతూ బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయటంపై కొండా అనుచరులు భగ్గుమన్నారు. తెలంగాణ భవన్ వద్ద ఆందోళన దిగిన కొండా అనుచరులకు, బీఆర్ఎస్ కేడర్‌కు మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీయగా, ప్రెస్‌మీట్‌లో కొండా సురేఖ బీఆర్ఎస్ తీరుతో కన్నీళ్లు పెట్టుకోవడంతో ఒక్కసారిగా ఓరుగల్లు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

అభివృద్ధిపై కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభివృద్ధిపై దూకుడుగా ముందుకు వెళుతున్నారు. గత ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైందని, పైసా నిధులు కూడా లేకుండా శిలాఫలకాలు వేసుకున్నారని నాయిని గత ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం హయంలో పదేళ్లుగాతఈ అసంపూర్తిగా ఉన్న కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు రూ.50కోట్ల నిధులు తీసుకు రావడంలో క్రీయశీలకంగా నాయిని వ్యవహరించారు. అంతేకాకుండా ప్రతీ వర్షాకాలంలో హనుమకొండ వాసులకు కంటికి కునుకు లేకుండా చేసే నయీంనగర్ వంతెన కోసం రూ.10కోట్ల వరకు నిధులు మంజూరు చేయించారు. ఈ రెండు పనులు కూడా బీఆర్ఎస్ హయాంలోనే పట్టాలెక్కినా నిధులు ముందుకు సాగలేదు. నాయిని రాజేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తొలి ప్రాధాన్యంగా నయీంనగర్ బ్రిడ్జి, కాళోజీ కళాక్షేత్రం పూర్తి చేయడంతో పాటు గత ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కూడా నాయిని విమర్శలను తిప్పికొడుతూ వస్తున్నారు. తమ ప్రభుత్వం హయాంలో చేసిన పనినే తాను చేసినట్టుగా చూపించుకుంటున్నారని నాయినిపై విమర్శలు చేస్తున్నారు. కాళోజీ కళాక్షేత్రానికి స్థలం కేటాయింపుతో పాటు రూ.45కోట్ల వరకు నిధులు కూడా తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని, అలాగే నయీంనగర్ వంతెనకు శంకుస్థాపన చేసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ రావటంతో పనులు నిలిచాయని కౌంటర్ ఇస్తు వస్తున్నారు. కాగా, ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశంలో కేటీఆర్ వరంగల్ అభివృద్ధి, ఎమ్మెల్యే తీరుపై చేసిన విమర్శలు కాంగ్రెస్ శ్రేణులను భగ్గుమనేలా చేశాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పరస్పర విమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఇరు పార్టీల శ్రేణుల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

కేటీఆర్ వ్యాఖ్యలు.. నాయిని ఘాటు స్పందన

హనుమకొండలోని నయీమ్ నగర్ బ్రిడ్జి విషయంలో మాట్లాడిన మాజీ మంత్రి కేటీఆర్ తాము బ్రిడ్జి కడితే ఇప్పుడున్న ఎమ్మెల్యే పూలాభిషేకాలు చేయించుకుంటున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందిం చా రు. ఆదివారం నయీంనగర్ బ్రిడ్జి వద్ద మీడియాసమావేశం నిర్వ హించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కేటీఆర్ నిజమైన రాజకీ యనాయకుడైతే నయీమ్‌నగర్ బ్రిడ్జి వద్దకు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తాను ఆధారాలతో వస్తానని, పదేళ్ల అధికారంలో ఉన్నా ఎందుకు నయీంనగర్ బ్రిడ్జ్ పూర్తి చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

నేతల సవాళ్లతో ఉద్రిక్తత..

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల సవాళ్ల తీవ్ర ఉద్రికత్తలకు దారి తీశాయి. కొన్నాళ్లుగా సవాళ్లు, ప్రతి సవాళ్లతో నేతల మధ్య జరిగిన మాట యుద్ధం సోమవారం పతాక స్థాయికి చేరింది. ఉదయం 11గంటలకు నయీంనగర్ వంతెన పరిశీలనతో పాటు ప్రెస్‌మీట్ పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సమాయత్తం కాగా.. మధ్యాహ్నం 12గంటలకు ఇదే వంతెనపై ప్రెస్‌మీట్‌కు అనుమతి తీసుకున్నారు. బీఆర్ఎస్ నేతలు కాస్త ఆలస్యం కావటంతో 12గంటల వరకు వంతెన వద్దకు కాంగ్రెస్ నేతలు చేరుకోవటంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు, కేడర్ భారీగా తరలి రావటంతో అదే స్థాయిలో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణుల మధ్య పరస్పర తోపులాటతో పాటు నినాదాలతో హోరెత్తించారు. ఇరువర్గాలకు సర్దిచెప్పేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. అయినా ఘర్షణాత్మక వాతావరణం సద్దుమణగకపోవటంతో మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు పంపారు. గంటకు పైగా నయీంనగర్ వంతెనపై ఇరువర్గాల ఆందోళనలు, తోపులాటలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం వంతెన వద్ద మేయర్ గుండు సుధారాణితో పాటు కాంగ్రెస్ నేతలు ప్రెస్‌మీట్ నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కూడా విలేకరుల సమావేశాన్ని నిర్వహించి కాంగ్రెస్ తీరు, పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సురేఖ

సోషల్ మీడియాలో ట్రోలింగ్.. సురేఖ కంటతడి

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వారు చేసిన ట్రోలింగ్ కూడా తీవ్ర ఉద్రిక్తతకు కారణమైంది. మంత్రి కొండా సురేఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్నారు. ఇటీవల కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మర్యాదపూర్వకంగా మంత్రి సురేఖను పూలదండతో సన్మానించారు. ఆ ఫొటోను ట్రోల్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు కూడా తప్పుగా మాట్లాడుతున్నారని కొండా అనుచరులు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో కొండా అనుచరులు విమర్శలు చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో అక్కడ బీఆర్ఎస్ శ్రేణులకు, వరంగల్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కేటీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు, సీఎంకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పసస్పరం ఆరోపణలు చేస్తుండటంతో తీవ్ర ఉద్రికత్త మధ్య పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అనంతరం మంత్రి కొండా సురేఖ గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కన్నీరు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో ఎంపీ రఘునందన్‌రావు తనకు దండ వేసిన ఫొటోను ట్యాగ్ చేసి 'వీరికి షాదీముబారక్ ఎవరు ఇచ్చారు' అని అసభ్యంగా పోస్టులు పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. తనను తీవ్రంగా అవమానించారని, నిన్నటి నుంచి తాను అన్నం తిననలేదని, నిద్రపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సురేఖ ప్రెస్‌మీట్ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం, కేటీఆర్ చేసిన వాఖ్యలపై భగ్గుమన్న ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగటం చర్చనీయాంశంగా మారింది. కాగా, సోమవారం వరుసగా వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు ఓరుగల్లు రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 30: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం అలసత్వం వహించరాదన్నారు. ప్రజావాణిలో మొత్తం 123 వినతులు అందగా ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 74, లీడ్ బ్యాంక్ 6, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 8, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ 3, పౌరసరఫరాల శాఖ, మహా నగర పాలక సంస్థ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖలకు కలిపి 24 వినతులు అందినట్లు తెలిపారు. జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పిల్లలకు అన్నప్రాశన చేస్తున్న కలెక్టర్ సత్యశారద

పిల్లలకు పోషక ఆహారాన్ని అందించాలి: కలెక్టర్

ఖిలావరంగల్, సెప్టెంబరు 30: పిల్లలకు పోషకాహారం అందించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం ఖిలావరంగల్ ముదిరాజ్‌భవనంలో పోషణ మాసోత్సవ జరిగిన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిచారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో బియ్యం, చిరుధాన్యాలు, పప్పులు, నూనె తదితర దినుసులతో చేసిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. చిన్నారులను అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌లో చేర్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40వేల కార్యక్రమాలను, 4,80,919 అంగన్‌వాడీ సెంటర్‌లలో చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం చేయించారు. పోషణమాసం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు బైరబోయిన ఉమా, పోశాల పద్మ, గుండు చందన, పల్లం పద్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టు వరంగల్ సీడీపీఓ ఎం.డెబోరా, ఐసీడీ ప్రాజెక్టు ఏసీడీపీవో హేమలత, ఖిలావరంగల్ సెక్టార్ సూపర్‌వైజర్ బి.కల్యాణి, పోషణ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ కార్తిక్ పాల్గొన్నారు.

సర్వేపై నిర్వేదం

- కేంద్ర డిజిటల్ సర్వేపై ఏఈవోల అసంతృప్తి
- పంట సహాయకులను ఇవ్వాలని విజ్ఞప్తి
- కొండలు, నిర్మానుష్య ప్రాంతంలో సర్వేకు వెళ్లే మహిళలకు కష్టాలే
- ఇప్పటికే 49 రకాల పనులు అప్పగించారంటూ ఆవేదన
- సమస్యను పరిష్కరించాలని కలెక్టర్, డీఏవోకు వినతి

వరంగల్ వ్యవసాయం, సెప్టెంబరు 30: భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఆహార భద్రత, పంటల బీమాలతోపాటు ప్రకృతి వైపరిత్యాలతో జరిగే పంట నష్టాన్ని అంచనా వేయ డం, ఆహార ధాన్యాల ఎగుమతి, పంటల కొనుగోలు, సాగు ప్రణాళిక, మార్కెటింగ్ తదితర అవసారాల కోసం డిజిటల్ సర్వేను చేపట్టాలని కేంద్ర వ్యవసాయశాఖ నిర్ణయించింది. దీనికి ఆదిలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. తగిన ఏర్పాట్లు చేయకుండానే పని పూర్తికావాలని వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవో)లపై ఒత్తిడి తెస్తోంది. ఏఈవో లు ఇప్పటికే మాతో 49రకాల పనులు చేయించుకుంటూ మళ్లీ మాపై డిజిటల్ సర్వే చేయమని ఒత్తిడి తేవడం సరైంది కాదని వాదిస్తున్నారు. ఒక్కో ఏఈవో 5 నుంచి పది వేల ఎకరాల వరకు క్లస్టర్ల వారీగా పంటల నమోదు, రైతుబంధు, రైతుబీమా, పంటల సాగు తదితర పనులు చేస్తున్నారు. వీటికి తోడు ఇప్పుడు డిజిటల్ సర్వే విజయవంతానికి పక్క రాష్ట్రాల మాదిరిగా కాంట్రాక్టుకు ఇస్తే సరిపోతుంది. తమకు సహాయకులను నియమిస్తే సర్వే చేసేందుకు అభ్యంతరం లేదని ఏఈవోలు పేర్కొంటున్నారు. ఇదే విషయంపై సోమవారం జిల్లా వ్యవసాశాఖ అధికారి అనురాధకు, కలెక్టర్ సత్యశారదను కలిసి విన్నవించుకున్నారు. సర్వేపై రాష్ట్ర వ్యాప్తంగా ఏఈవోలు నిరసనలో భాగంగా మెమోరాండాలను సమర్పించారు.



కలెక్టర్‌ను కలిసేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా ఏఈవోలు

సర్వేకు సహాయకులు కావాలి

జిల్లాలో 59మంది ఏఈవోలు పని చేస్తున్నారు. జిల్లాలో వానాకాలంలో 2.72లక్షల ఎకరాలలో వివిధ పంటలు సాగవుతున్నాయి. యాసంగిలో 2.20లక్షల ఎకరాల సాగవుతోంది. ఇప్పటికే రైతుల వారీగా పంట నమోదు ప్రక్రియ చేపట్టారు. 40శాతం మహిళ ఏఈవోలే ఉండడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఐదువేల ఎకరాలకు ఒక ఏఈవోను నియమించి రైతుల వారీగా పంటల నమోదును చేపడుతున్నారు. పంటల నమోదు కన్న డిజిటల్ సర్వే కొంత ఇబ్బందికరంగా ఉండడంలో ఏఈవోలు సర్వే చేసే ఎకరాల సంఖ్యను ఐదు వేల నుంచి వెయ్యి ఎకరాలకు కుదించాలని కోరుతున్నారు.

ఎందుకీ సర్వే...

భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఆహార భద్రత, పంటల బీమాలతోపాటు ప్రకృతి వైపరిత్యాలతో జరిగే పంట నష్టాన్ని అంచనా వేయడం సర్వే ఉద్దేశం. అలాగే ఆహార ధాన్యాల ఎగుమతి, పంటల కొనుగోలు, సాగు ప్రణాళిక, మార్కెటింగ్ తదితర అవసరాలకూ ఉపయోగపడుతుంది. వ్యవసాయ రంగం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)ని రూపొందించే లక్ష్యంతో డిజిటల్ అగ్రిమిషన్ పథకాన్ని కేంద్ర అమల్లోకి తెచ్చింది.

సమస్యల్ని పరిష్కరించాలి

– హన్మంతు, జిల్లా ఏఈవోలను సంఘం అధ్యక్షుడు



డిజిటల్ సర్వేతో ఏఈవోలు ఎదుర్కొనే ఇబ్బందులను జిల్లా వ్యవసాయశాఖ అధికారి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతామని చెబుతున్నారు. సర్వే చేయాలంటే గుట్టలు, కొండలు, అటవీ ప్రాంతం వరకు ఒక్కరే అదీ మహిళా ఏఈవో చేయడమనేది సరైనది కాదు. ఒక్కరే వెళ్లిన సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం సమాచారం ఇచ్చేవారు కూడా ఉండరు. సర్వే నంబర్‌లో ఉండి చేస్తే తప్ప యాప్ ఓపెన్‌కాదు. అలాంటి కచ్చితత్వంతో కూడిన పనికి సౌకర్యాలు కల్పించాలి.

నేటి నుంచి డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 30 : డీఎస్సీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో అర్హులైన అభ్యర్థులకు మంగళవారం నుంచి 1:3 ప్రాతిపదికన సర్టిఫికేట్ల పరిశీలన ప్రారంభం అవుతుందని డీఈవోలు ఎం.జ్ఞానేశ్వర్, డి.వాసంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలో డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న 301 ఖాళీ పోస్టులకు 1:3 ప్రాతిపదికన 903 మంది అభ్యర్థులకు, హనుమకొండ జిల్లాలో 187 పోస్టులకు 561 మంది డీఎస్సీలో అర్హులైన అభ్యర్థులను 1:3 ప్రాతిపదికన సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌కు రావాలని సూచించారు. వరంగల్ జిల్లా అభ్యర్థులకు ప్రభుత్వ డైట్ కళాశాలలో, హనుమకొండ జిల్లా అభ్యర్థులకు సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్టిఫికేట్ల పరిశీలిన కేంద్రాల్లో హాజరు కావాలని వారు పేర్కొన్నారు. ఈ నెల 1 నుంచి 5 వరకు సబ్జెక్టుల వారీగా సర్టిఫికేట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అభ్యర్థులు వారికి సంబంధించిన అన్ని ఒరిజినల్స్‌తో పాటు సెల్ఫ్ అటెస్టు చేసిన రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, ఒరిజినల్ ఆధార్, పాన్ కార్డులను తీసుకురావాలని వారు సూచించారు.

అవార్డులు ప్రతిష్టను పెంచుతాయి

- నగర మేయర్ గుండు సుధారాణి
- నైబర్ హుడ్ చాలెంజ్ సర్టిఫికెట్‌ను మేయర్‌కు అందజేసిన అధికారులు

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 30 : మనం చేసే సేవలకు వచ్చే అవార్డులు ప్రతిష్టను పెంచుతాయని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్‌యూఏ) ఆధ్వర్యంలో ఢిల్లీలో స్మార్ట్‌సిటీ నగరాలకు సంబంధించిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నర్సరింగ్ నైబర్ హుడ్ చాలెంజ్ (ఎన్ఎన్‌సీ) పోటీలలో దేశంలోని ఐదు నగరాలకు గుర్తింపు లభించింది. ఇందులో గ్రేటర్ వరంగల్ టాప్ - 5లో నిలిచింది. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ నుంచి వరంగల్ బల్దియాకు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును స్మార్ట్ సిటీ విభాగం ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర వారం రోజుల క్రితం అందుకున్నారు. సోమవారం స్మార్ట్ సిటీ అధికారులు వరంగల్ బల్దియాకు చేరుకుని మేయర్ గుండు సుధారాణిని కలిసి సర్టిఫికెట్‌ను మేయర్‌కు అందించారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడారు. ఎన్ఎన్‌సీ పోటీలలో బెంగుళూరు, ఇండోర్, జబల్‌పూర్, కొచ్చి, నగరాలతో పాటు వరంగల్‌కు స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డు రావడానికి కృషి చేసిన స్మార్ట్ సిటీ ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 100 స్మార్ట్ సిటీ నగరాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఫేజ్ -1లో భాగంగా ఎన్ఎన్‌సీ చాలెంజ్ పేరుతో వరంగల్ నగరంలో ఎంహెచ్ నగర్‌లో 56 గంటలలో చిట్టి పార్క్‌ను ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించామన్నారు. అంతేకాకుండా క్రిస్టి యన్ కాలనీలో నైబర్ హుడ్ పార్క్, కరీమాబాద్‌లో గుండు బావి, శ్రీనగర్ కాలనీలో సెన్సోరి పార్క్, ఎస్‌వీ స్కూల్‌లో సైన్స్ పార్క్, అంబేద్కర్ కూడలి వద్ద బుద్ధ ప్లాజాలను నిర్ధేశిత సమయంలో ఏర్పాటు చేసి డాక్యుమెంటేషన్ కమిటీకి పంపించడం జరిగిందన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి అధికారులు మరిన్ని అవార్డులు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మేయర్‌ను కలిసిన వారిలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్రతో పాటు ఈఈలు, డీఈలు, ఏఈలు ఉన్నారు.



మేయర్‌కు సర్టిఫికెట్ అందిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30, 9.45,12.15,12.25,12.30, ,12.45,1.00,3.30,3.45, 3.45,4.00,4.15,6.45,7.00, 7.05,7.15,7.30,10.00, 10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30, 10.00,11.35,11.55,12.10, 2.55,3.20,3.50,4.10,6.15, 6.20,6.25,6.45,7.10,9.40, …
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15, 11.35,11.55,12.15,2.20, 2.50,3.10,3.30,3.50,5.55, 6.25,6.45,7.05,7.25,9.30,10.00, 10.20,10.30,10.40,11.00
విశ్వక్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15, 12.40,2.20,2.50,3.50,5.55,6.25, 7.00,7.25,9.30,10.00,10.30, 11.00 హిందీ: 9.00,6.55,10.40
… సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
… సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్ 8.20,10.00,11.50,3.20,4.20, 6.50,7.50,10.20,11.20
…

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్‌2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
…

అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయకల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
విజయ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
…

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పిపి - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్-ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
…

బతుకమ్మ దసరా ఏర్పాట్లపై సమావేశం

వేలేరు ,సెప్టెంబర్ 30: బతుకమ్మ, దసరా ఏర్పాట్లపై వేలేరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన రెవెన్యూ ,ఆరోగ్య శాఖ ,పోలీసు శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. రాబోయే బతుకమ్మ , దసరా ఏర్పాట్లలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా మెరుగైన సౌకర్యాలను అందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలో పారిశుద్యం, వీధి దీపాలు ,శాని టేషన్ వంటి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పనులు పూర్తి అయ్యే వరకు గ్రామాలలోజీపీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

అక్టోబర్ 3న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
…
SRI VIJAYA FILMS

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	శ్వేత - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ (150- 100/- 50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాక్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
[illegible] - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.30,12.40,7.20,11.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
విశ్వక్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.30,4.25,10.55 తమిళ్: 7.15pm
… సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
… సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.30,1.15,7.15,10.30
…
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 3న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
…
BGM STUDIO RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
…
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
…
RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739



నయీంనగర్ బ్రిడ్జి సందర్శనలో వినయ్‌భాస్కర్, సుందర్‌రాజ్ తదితర బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నయీంనగర్ బ్రిడ్జి వద్ద రణరంగం

- నిర్మాణ ఘనత తమదేనన్న మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్
- ఖండించేందుకు కాంగ్రెస్ నేతల ప్రయత్నం
- ఇరు పార్టీల శ్రేణుల పరస్పర నినాదాలు, తోపులాట
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు శ్రమించిన పోలీసులు
- వాహనాల్లో వినయ్‌భాస్కర్, ఇతర నేతల తరలింపు

హనుమకొండ సిటీ, సెప్టెంబరు 30 : హనుమకొండ నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణ ఘనతపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఉద్రిక్తతకు దారితీశాయి. నిన్నటి వరకు మీడియా, ఇతర మార్గాల్లోనే జరిగిన మాటల యుద్ధం.. సోమవారం ఏకంగా ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల ప్రత్యక్ష యుద్ధానికి దారితీసింది. దీంతో నయీంనగర్ బ్రిడ్జి ప్రాంతం రణరంగంగా మారింది. పరిస్థితి చేయి దాటుతున్న క్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. వినయ్‌భాస్కర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు బ్రిడ్జిని పరిశీలించి రోడ్డుపై బైఠాయించారు. ఆ సమయంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేయగా పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వారిని చెదరగొట్టి.. వినయ్‌భాస్కర్ ఇతర బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకొని వాహనాల్లో తరలించారు. మొత్తంగా సుమారు రెండు గంటల పాటు నయీంనగర్ బ్రిడ్జి వద్ద హై టెన్షన్ వాతావరణం కనిపించింది.

జరిగిందేంటంటే..

నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణమే కాదు బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి మాడ వీధులతో పాటు ఇతర అభివృద్ధి పనులను తొమ్మిది నెలల వ్యవధిలోనే చేపట్టామంటూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటిస్తూ వచ్చారు. దీనిపై పలు మార్లు స్పందించిన మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఆ ఘనత తమదేనని, తమ హయంలోనే నిర్మాణాలు చేపట్టామంటూ ప్రతి వాదన చేస్తూ వచ్చారు. 'మిత్ర' సంబోధం చేస్తూనే ఇద్దరూ తమ రాజకీయ వైరాన్ని బహిర్గతం చేస్తుండటం నగరంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే నయీంనగర్ మాత్రమే కాదు పలు అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని నాయిని సవాల్ విసిరారు. అంతేకాదు హనుమకొండలో తాము చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ తమ ఘనతగా చెప్పుకొంటుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొంటున్నారన్న ఎమ్మెల్యే నాయిని కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబరు 29న బ్రిడ్జి వద్ద చర్చకు రావాలని కేటీఆర్, వినయ్‌భాస్కర్‌కు ఆయన సవాల్ కూడా విసిరారు. తన సవాల్ మేరకు రాజేందర్‌రెడ్డి ఆదివారం బ్రిడ్జి వద్దకు వచ్చి మీడియాతో మాట్లాడారు. నయీంనగర్ బ్రిడ్జి కూల్చివేత, నిర్మాణం వరకు జరిగిన ప్రక్రియ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి నిధుల మంజూరు, నిర్మాణ పూర్తి వరకు వివరిస్తూ బీఆర్ఎస్ నేతల తీరును ఖండించారు.

ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11గంటలకు నయీంనగర్ బ్రిడ్జి సందర్శనకు మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వచ్చారు. అప్పటికే నయీంనగర్ బ్రిడ్జి వద్ద మీడియా సమావేశం ఉంటుందని కాంగ్రెస్ ప్రకటించగా మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు తోట వెంకన్న, రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీతో పాటు అజీజ్‌ఖాన్, రజాలీ, అబూబాకర్ తదితరులు బ్రిడ్జికి కొద్ది దూరంలో నిలిచారు. బీఆర్ఎస్ సందర్శన తరువాత మీడియాతో మాట్లాడేందేకు వారంతా సిద్ధమయ్యారు. కానీ అప్పటికే పరిస్థితి వేడెక్కింది.

ఉద్రిక్తతు దారి తీసిన వైనం

మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మీడియాతో మాట్లాడిన తరువాత బ్రిడ్జి వద్దకు వచ్చేందుకు మేయర్ గుండు సుధారాణి ఇతర కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఆ సమయంలోనే కార్యకర్తలు తోపులాటకు దిగడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. వారు ఘర్షణ పడడంతో బ్రిడ్జి రణరంగానికి వేదికగా మారింది. అప్పటికే అక్కడ మోహరించిన అప్రమత్తమై ఇరువర్గాలకు నచ్చజెప్పినా ఫలితం లేకపోవడంతో వారు చెల్లా చెదురు చేశారు. కానీ పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు శ్రమించాల్సి వచ్చింది. రోడ్డుపై బైఠాయించిన వినయ్‌భాస్కర్ ఇతర నాయకులను పోలీసులు వాహనాల్లో బీఆర్ఎస్ కార్యాలయానికి తరలించారు. ఇక ఆ పక్కనే ప్రజాభవన్ ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే నయీంనగర్ బ్రిడ్జి విషయంలో బీఆర్ఎస్ హయాంలో నాడు ఆ పార్టీలో ఉన్న నాయకులే.. నాటి ప్రతిపక్ష, నేటి అధికార కాంగ్రెస్ వైపు మాట్లాడటాన్ని చూసిన స్థానికులు ఇదేనేమో రాజకీయ స్నేహం అంటే అని చర్చించుకోవడం కనిపించింది.

ఆనాడే నగరాభివృద్ధి ప్రణాళికలు : మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్



నయీంనగర్ బ్రిడ్జిని సందర్శించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఇతర బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయంలోనే నగరాభివృద్ధి కోసం రూ.500 కోట్ల ప్రణాళికలు సిద్ధమయ్యాయని వినయ్‌భాస్కర్ వెల్లడించారు. నయీంనగర్ బ్రిడ్జి, నాలా విస్తరణతో పాటు మరికొన్ని అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. నిధుల మంజూరు, అవసరత ప్రాధాన్యత క్రమంలో నిర్మాణ పనులు చేపట్టేందుకు సిద్ధమైనట్లు వివరించారు. గొప్పలు చెప్పుకోవడం తమకు ఇష్టం లేదని, కేయూ వంద ఫీట్ల రోడ్డు నిర్మాణం, ఆపై నయీంనగర్ బ్రిడ్జి చేపట్టేందుకు సిద్ధమైన క్రమంలో ఎన్నికలు వచ్చాయని వివరించారు. నాడు మంజూరైన నిధులతోనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఆ ఘనతను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తమదిగా చెప్పుకొంటున్నారని, రాష్ట్రం కోసం పోరాడిన చరిత్ర తమదని, ఎమ్మెల్యే నాయిని తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

బీఆర్ఎస్‌ది రాజకీయ రాద్ధాంతం : మేయర్ గుండు సుధారాణి



అసత్యప్రచారాలతో బీఆర్ఎస్ రాజకీయ రాద్ధాంతం చేస్తోందని మేయర్ గుండు సుధారాణి విమర్శించారు. నయీంనగర్ బ్రిడ్జి వద్ద ఆమె మీడియాతో మాట్లాడారు. గతంలో వరదల సమయంలో నగరం ముంపునకు గురైందని, బీఆర్ఎస్ హయంలో బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు మాత్రమే జరిగాయని, నిర్మాణం చేపట్టలేదన్నారు. నిధుల కేటాయింపు కూడా లేదని ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి బాహటంగానే చెబుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాజేందర్‌రెడ్డి నయీంనగర్ బ్రిడ్జితో పాటు కాళోజీ కళాక్షేత్రం ఇతర అనేక అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించుకున్నారన్నారు. నయీంనగర్ పాత బ్రిడ్జి కూల్చివేసి నాలుగు నెలల్లోనే నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశారని తెలిపారు. నిధులు తీసుకొస్తేనే కదా బ్రిడ్జి నిర్మాణమే కాకుండా ఇతర అభివృద్ధి పనులు పూర్తి అవుతున్నాయంటూ వివరించారు. దీనిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని, తమ హయంలోనే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టామంటూ వినయ్‌భాస్కర్ చెప్పడం అసత్య ప్రచారమని కొట్టి పారేశారు.

ఎంపీడీవో కార్యాలయం ఐనవోలుకు మార్పు

- ఆదేశాలు జారీచేసిన కలెక్టర్



ఎంపీడీవో కార్యాలయం మార్పుపై కలెక్టర్, ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

ఐనవోలు, సెప్టెంబరు 30: ఐనవోలు ఎంపీడీవో కార్యాలయాన్ని తక్షణమే హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి ఐనవోలు మండలకేంద్రానికి మార్చాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాలు జారీచేశారు. ఏడేళ్ల కిందట ఏర్పడిన ఐనవోలు మండల కేంద్రంలో నేటికీ ఎంపీడీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదు. జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లిలో ఐనవోలు ఎంపీడీవో కార్యాలయం కొనసాగుతోంది. ఈ కార్యాలయాన్ని ఐనవోలుకు మార్చాలని గతంలో ఆంధ్రజ్యోతిలో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. సోమవారం ఐనవోలు కేజీబీవీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం సమస్యపై ఆంధ్రజ్యోతి కథనాలను టెస్కాబ్ చైర్మన్ దృష్టికి పలువురు తీసుకెళ్లగా ఆయన నేరుగా కలెక్టర్, ఎమ్మెల్యే వద్దకు వెళ్లి ఎంపీడీవో కార్యాలయాన్ని హనుమకొండ నుంచి ఐనవోలుకు మార్చడానికి జరుగున్న జాప్యంను వివరించారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లును పిలిచి కార్యాలయంను తక్షణమే ఐనవోలుకు మార్చాలని అందుకు కావాల్సిన ఆదేశాలను జరీచేస్తానన్నారు. సాయత్రం కలెక్టరేట్‌కు రావాలని కలెక్టర్ ఎంపీడీవోకు స్పష్టం చేశారు. దీంతో ఎంపీడీవో కార్యాలయాన్ని హనుమకొండ నుంచి ఐనవోలుకు మార్చడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో కలెక్టర్‌కు లేఖపెట్టడం వెంట వెంటనే జరిగిపోయింది. ఒకటి రెండు రోజుల్లో హనుమకొండలోని కార్యాలయాన్ని ఖాళీ చేసి ఐనవోలులో ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఖాళీగా ఉన్న హాస్టల్ భవనం లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తున్నటు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో రఘుపతి తెలిపారు.

రామన్నగూడెం యువకులది సహజ మరణమే

నిర్ధారించిన వరంగల్ ఫోరెన్సిక్ ల్యాబ్

నర్సింహులపేట, సెప్టెంబరు 30: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెంలో ఒకేరోజు ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మిస్టరీ వీడింది. ఆ యువకులది సాధారణ మరణమేనని వరంగల్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ సోమవారం వివరాలు వెల్లడించారు. రామన్నగూడెం గ్రామంలో ఈ ఏడాది జూన్ 10న స్నేహితుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న బొల్లోజు శ్రావణ్, ఎస్‌కె రహీమ్, ఉపేంద్రాచారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారికి మెరుగైన వైద్యం అందించినా బొల్లోజు శ్రావణ్, ఎస్‌కే రహీమ్ మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తింది. వీరి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం యువకుల శరీరంలో ఎలాంటి విషపూరిత ఆహారం కలవలేదని, ఆ యువకులు సహజంగానే మృతి చెందినట్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై సురేష్ తెలిపారు. అయితే యువకుల మృతిపై రామన్నగూడెం వాసుల అనుమానాలకు ఈ ల్యాబ్ ఇచ్చిన నివేదికతో తెరపడింది.

రక్తదానం.. ప్రాణదానం

- ఆపన్నహస్తం అందిస్తున్న రెడ్‌క్రాస్
- రోగులను ఆదుకుంటున్న ఎంజీఎం బ్లడ్ బ్యాంక్
- ఎందరికో జీవం పోస్తున్న దాతలు

నేడు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం





వరంగల్ మెడికల్, సెప్టెంబరు 30 : రక్తదానం అంటే ప్రాణదానం.. అవసరమైన వ్యక్తికి రక్తాన్ని దానం చేయడం మానవుడి నైతిక విలువల్లో ఒకటి. ప్రపంచంలో ప్రతీ 2 సెకన్లకు ఎవరో ఒకరు రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. పూర్తి ఆరోగ్యంతో ఉన్నవారి రక్తం ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతుంది. స్వచ్ఛందంగా రక్త దానం చేయడానికి ఎందరో ముందుకు వస్తున్నారు. కొందరు 50 సార్ల కన్నా ఎక్కువగా రక్తదాన చేసినవారున్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, పైగా వారు మరింత ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్లు చెబుతున్నారు. స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, రక్తదాతలను ప్రోత్సహించడానికి ప్రతీ సంవత్సరం అక్టోబరు 1న జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఎక్కువ సార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలు కాపాడిన వారు చాలామందే ఉన్నారు. అయితే రక్తదానం చేయడం మంచిది కాదని ఎంతోమంది అపోహపడుతుంటారు. కానీ రక్తదానం వల్ల క్యాన్సర్ రిస్కును తగ్గించుకోవచ్చని, గుండె సంబంధ వ్యాధులు దరిచేరవని, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుందని, ఏడాదికి రెండు, మూడు సార్లు రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కొవ్వును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే రక్తదానం చేసేవారు వైద్యుల సూచనలు, కొన్ని పరీక్షల తర్వాత చేయాల్సి ఉంటుంది.

రోగుల సేవలో ఎంజీఎం బ్లడ్ బ్యాంక్, రెడ్‌క్రాస్

వరంగల్ ఎంజీఎంలోని బ్లడ్ బ్యాంక్ అవసరమైనంత రక్తాన్ని రోగులకు సమకూర్చడం ద్వారా విశేషమైన సేవలందిస్తోంది. పూర్తిగా రక్తం కావాల్సినవారికి రక్తం, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్, ఎర్రరక్త కణాలు మాత్రమే అవసరమైనవారికి రక్తం నుంచి వేరు చేసి అందజేస్తోంది. తలసేమియా, రక్తహీనత, క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తాన్ని ఉచితంగా ఇస్తోంది. ఏటా 11వేల యూనిట్ల రక్తాన్ని రోగులకు సమకూరుస్తున్న ఈ బ్లడ్ బ్యాంక్ ఆ మేరకు అవసరమైన రక్తాన్ని సేకరించేందుకు ప్రతీ నెల నాలుగు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఉచితంగా, ప్రైవేటు ఆసుపత్రుల రోగులకు మాత్రం యూనిట్ రూ.1050 చొప్పున అందజేస్తోంది. ప్రతి రక్తదానం చేస్తే వారికి కావాల్సిన గ్రూప్ రక్తాన్ని రూ.800 ఇస్తోంది. అలాగే హనుమకొండ సుబేదారిలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్ఎస్) కూడా రక్త సేకరణ, సరఫరాలో ప్రముఖపాత్ర పోషిస్తోంది. తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తోంది. రక్తాన్ని నిల్వ చేయడానికి, రక్తం నుంచి ప్లాస్మా, ప్లేట్‌లెట్, ఎర్ర రక్తకణాలను వేరు చేయడానికి అధునాతనమైన పరికరాలు ఇందులో ఉన్నాయి. ఏటా రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా రక్తదాతలను ప్రోత్సహిస్తోంది.

ఆ సంఘటనే నన్ను రక్తదాతగా మార్చింది.. : భాస్కర్, రక్తదాత



వరంగల్ దేశాయిపేటకు చెందిన భాస్కర్ వృత్తి రీత్యా ప్రైవేటు ఉపాధ్యాయుడు. 2007లో తన సోదరుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో శస్త్రచికిత్సకు రక్తం అవసరమై రెండ్రోజుల పాటు అనేక మందిని సంప్రదించారు. కానీ రక్తం దొరక్కపోవడంతో చివరకు తాను రక్తం ఇవ్వడంతో ఆపరేషన్ జరిగి తన సోదరుడు కోలుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 55 సార్లు రక్తదానం చేసిన భాస్కర్ ప్రతీ మనిషి రక్తదానం చేస్తే ఎందరో ప్రాణాలు నిలుస్తాయని, తన అన్న ఉదంతం తనను రక్తదాతగా మార్చిందని చెబుతున్నారు.

131 సార్లు రక్తదానం చేసిన రాజేశ్వర్‌రావు



వరంగల్‌లోని మట్టెవాడకు చెందిన తోట రాజేశ్వర్ రావు ఆర్య ఇప్పటి వరకు 131 సార్లు రక్తదానం చేశారు. రక్తదానం గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. తన 20వ ఏట నుంచి మొదలు పెట్టి ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నారు. ఇప్పటి వరకు 131 సార్లు రక్తదానం చేసి రికార్డు నెలకొల్పారు. అంతేకాదు రక్తదానంపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఆదుకుంటూ ఎన్నో పురస్కారాలు అందుకున్నారు.



26 సార్లు రక్తదానం చేశా : మధు

పెరుమాండ్ల మధు వృత్తిరీత్యా జర్నలిస్టు. రక్తదానం సామాజిక బాధ్యతగా ఇప్పటి వరకు 26 సార్లు రక్తదానం చేశారు. మన ముచ్చట్లు అనే సంస్థ ద్వారా ఆయన పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆ సంస్థ ద్వారా పలుమార్లు రక్త దాన శిబిరాలు నిర్వహించారు. అందరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

చేయూతనిస్తే.. చేతికర్రతో ఏం పని?

- జీవిత చరమాంకంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులు
- సంక్షేమ శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం

హనుమకొండ సిటీ, సెప్టెంబరు 29 : నవమాసాలు మోసి, కని ఒక బతుకునిస్తారు. ఆ పిల్లల బతుకులు చల్లగా ఉండాలని మనసారా కోరుకుంటారు. వారిని ప్రయోజకులను చేయడంలోనే అలసిపోయినా జీవిత పయనంలో తామూ సేద దీరాలని ఆశిస్తారు. బిడ్డల ప్రేమ లభిస్తే చాలు. తమను కంటికి రెప్పలా చూసుకుంటే చాలు తమకంతకన్నా ఏం కావాలి భగవంతుడా.. అని కలలు కంటారు. కానీ ఆ కలలు ఛిద్రమైతే.. బాధ్యత మరిచి బిడ్డలు తమను భారంగా భావిస్తే.. ఎలాగైనా వదిలించుకోవాలని చూస్తే ఆ తల్లిదండ్రుల మనసులు ముక్కలవుతాయి. అలా ప్రస్తుత సమాజంలో ఎంతో మంది వృద్ధులు దేవుడిపైనే భారం వేసుకుంటూ దిక్కులేని వారిగా మౌనంగా రోదిస్తూ రోడ్డున పడుతున్నారు. తమ కనుపాపల ఆలనాపాలనాకు నోచుకోక.. ఉప్పెనలా వచ్చే కన్నీటి సునామీని దిగమింగుతూ.. బాధను బయటి వారికి చెప్పి తమ కన్నవారిని తక్కువచేయలేక చేయూతనిచ్చే వారు లేక.. చేతికర్రే ఆసరగా.. ఆశ్రమాలే ఆశ్రయంగా.. దుఃఖ దినాలను గడుపుతున్నారు. అలాంటి వారి నిస్సహాయస్థితిని ప్రపంచానికి చూపుతూ.. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోని కన్నవారిని గుణపాఠాలు చెప్పేలా 'ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని' జరుపుతున్నారు. వయోజనుల హక్కుల ఉల్లంఘన, వారిని మానసికంగా, శారీరకంగా వేధించే చర్యలు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న క్రమంలో 2002లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(డబ్ల్యుహెచ్‌వో) ప్రపంచాన్ని ఈ అంశంపై మేల్కొలిపే చర్యలను చేపట్టింది. ప్రపంచంలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, మేధావి, సామాజిక వర్గాలు వయో వృద్ధుల సమస్యలపై గళమెత్తాయి. ఈ క్రమంలోనే అక్టోబరు 1వ తేదీన ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

ముందస్తుగా వారోత్సవ కార్యక్రమాలు

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు వారోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నెల 25న ప్రారంభమైనా ఈ కార్యక్రమాల్లో వృద్ధుల హక్కులు, చట్టాలు, బిడ్డల పోషణ బాధ్యత తదితర అంశాలపై ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు.

చేయూత లేక.. ఆశ్రయం దొరక్క..

జీవితమంతా కడుపునపుట్టిన పిల్లల బాగోగులు, వారి ఉన్నతి కోసం శ్రమించిన తల్లిదండ్రులకు ప్రస్తుతం వృద్ధాప్యం ఓ భారంగా మారుతోంది. గుండెల్లపై ఆడుకున్న బిడ్డలే.. పెద్దయ్యాక గుండెలపై తన్నుతుంటే భరించలేక మరింత కుంగిపోతున్నారు. సూటిపోటి మాటలు.. వేధింపులు.. అగౌరవ పరిస్థితుల మధ్య జీవిత చరమాంకాన్ని నరకంగా భరించాల్సిన దుస్థితిలో ఉన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలంటూ పిల్లలు విదేశాలకు వెళుతుండటంతో ఎంతో మంది తల్లిదండ్రులు స్వగ్రామాల్లో ఒంటరి జీవితాలు గడుపుతున్నారు. ఏడాదికో.. రెండేళ్లకో.. పండుగలు పబ్బాలకు వచ్చినా.. ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లో చేతిలో పట్టుకుని సెల్‌ఫోన్లతోనే కాలక్షేపం చేస్తున్నారు తప్ప తల్లిదండ్రుల బాగోగుల గురించి పట్టించుకోని వారెందరో ఉన్నారు. ఇక కొందరైతే ఏళ్లతరబడి విదేశాల్లోనే ఉంటూ ఆన్‌లైన్ పలకరిస్తున్నారు. మరి కొందరు వృద్ధుల జీవితమైతే దారుణం. బిడ్డలు తరిమివేయడం, కోడళ్లు, కుటుంబ సభ్యులు ఈసడించుకోవడం లాంటి పరిణామాలతో తల్లడిల్లుతున్నారు. చిన్నతనంలో బిడ్డల కంట నీరొస్తే తట్టుకోలేకపోయిన ఆ తల్లిదండ్రులకు.. ఆ బిడ్డలే పెద్దాయ్యాక కన్నవారిని వృద్ధాశ్రమాల్లో నిస్సిగ్గుగా, నిర్దయగా చేర్చి చేతులు దులుపేసుకుంటున్నారు. ఇలా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విస్మరించినా, వారికి ఆర్థిక బాధలు కలగజేసినా కఠిన చర్యలు ఎదుర్కొవాల్సిందే. తల్లిదండ్రులు తమ బిడ్డల నిరాధరణపై ఆర్డీవోకు విజ్ఞాపన చేస్తే చట్టరీత్యా విచారణ జరిపి ఆ తదుపరి చర్యలను ఎదుర్కోవాల్సిందే. బిడ్డలు ఉద్యోగులైతే వారి వేతనాల నుంచే కోత విధించే అవకాశాలున్నాయి.

చట్టరీత్యా చర్యలు ఎదుర్కోవాల్సిందే..

వృద్ధుల ఆలనాపాలనా విషయంలో బిడ్డలు ఏమాత్రం ఇబ్బందులు పెట్టినా చట్టరీత్యా తీసుకునే చర్యలను ఎదుర్కోవాల్సిందే. ముఖ్యంగా వారికి సరైన వైద్యం ఇప్పించడంలో నిర్లక్ష్యం చేయడం, దురేద్దశపూర్వకంగా వారికి అధిక మోతాదులో మందుల ఇవ్వడం, ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు పెట్టడం, కనీస వసతుల కల్పనను విస్మరించడం లాంటి ఎన్నో అంశాలు వయోజన వేధింపుల పరిధిలోకి వస్తాయి. ఇలాంటి సమస్యలపై వృద్ధులు ఫిర్యాదు చేస్తే చట్టపరంగా శిక్ష తప్పదు. 1973 సెక్షన్ 125 ప్రకారం తమను తాము పోషించుకోలేని పరిస్థితిలో ఉన్న తల్లిదండ్రులకు వారి పోషణకయ్యే ఖర్చులను పిల్లలే భరించాలి. అలాగే సెక్షన్ 24ప్రకారం ఏదైనా దురుద్దేశంతో వృద్ధుల సంరక్షణ బాధ్యతలను వదిలేస్తే జైలు శిక్ష, జరిమానా కూడా ఉంటుంది.

ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబరు 14567

పిల్లల నిరాదరణకు గురైన తల్లిదండ్రులు న్యాయపరంగా పోరాడేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాల్సి ఉంటుంది. తమకు జరిగే అన్యాయంపై 14567 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. దాంతో ప్రత్యేక విభాగం అధికారులు విచారణ జరిపించి వృద్ధులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు.

ఆంధ్రజ్యోతి WARANGAL CITY 8
వరంగల్ సిటీ
● వరంగల్ ● ఖిలావరంగల్
మంగళవారం 1 అక్టోబరు 2024





మంత్రికి ఆహ్వాన పత్రం అందిస్తున్న ప్రకాశ్

3 నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రి వేడుకలు

కాశిబుగ్గ, సెప్టెంబరు 30: శ్రీదేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు అక్టోబరు 3 నుంచి శ్రీ కనకదుర్గమాత దేవస్థానంలో నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ తెలిపారు. ప్రారంభోత్సవానికి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని సోమవారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానపత్రిక అందించారు. 3న బాలత్రిపుర సుందరిగా, 4న అన్నపూర్ణగా, 5న గాయత్రిగా, 6న మహాలక్ష్మీగా, 7న లలితాదేవిగా, 8న భవాని, 9న శ్రీ సరస్వతిగా, 10న కనకదుర్గగా, 11న శ్రీ రాజరాజేశ్వరీగా, 12న మహిషాసుర మర్ధినిగా పూజలుంటాయని ప్రకాష్ పేర్కొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న వీహెచ్‌పీహెచ్ నాయకులు

తిరుమల లడ్డూ కల్తీపై నిరసన

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 30: తిరుమల లడ్డూను కల్తీ చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని, పవిత్రంగా భావించే లడ్డూను అపవిత్రం చేయడం బాధాకరమని భజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత ప్రయోజక్ పేర్కొంది. తిరుమలతిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ అపవిత్రతపై విశ్వహిందు పరిషత్ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు భజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత ప్రయోజక్ శివరాములు ఆధ్వర్యంలో కల్టెరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. శివరాములు మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి దర్శనం అంటేనే భక్తులకు గొప్ప మధురానుభూతి అన్నారు. అలంటిది స్వామివారి లడ్డూను కల్తీ చేయడం ఏంటని ప్రశ్నించారు. 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో లడ్డూ తయారీలో జంతువుల కొవ్వుతో కూడిన నెయ్యిని వినియోగించడం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డూలో నాసిరకం పదార్థాలలతోపాటు పంది, చేపల కొవ్వుతో కూడిన వాటిని వాడటం మానివేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, వెలగందుల రాజు, ఆదిత్య, ఆదిత్య సాయి, ఓంకుమార్, ఉదయ్ శ్రీరాం, సునంద్, రామానుజం పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంపై వేగం పెంచండి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 30 : గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై వేగం పెంచాలని, ఫిర్యాదుదారులకు సరియైన సమయంలో స్పందించి సత్వరమే న్యాయం చేయాలని వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ బల్దియా కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజావాణి (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమానికి నగర ప్రజల సమస్యలతో రాగా కమిషనర్ నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తు స్వీకరించిన తర్వాత వెంటనే అక్కడి విభాగాల అధికారులను పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన గ్రీవెన్స్‌లో 76 ఫిర్యాదులు స్వీకరించినట్టు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, ఇన్‌చార్జి సీపీ రవీంద్ర రాడేకర్, ట్యాక్సీల విభాగం అధికారి బిర్రు శ్రీనివాస్, డీసీపీ ప్రసన్నరాణి, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకర్ లింగం, టీపీఆర్‌వో కోళ రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు. మొత్తం వివిధ విభాగాల నుంచి 76 వినతులను అధికారులు స్వీకరించారు.

- గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్‌లోని పోతననగర్ ప్రాంతంలో లైట్లు వెలగడం లేదని మాదిగ అభివృద్ధి పరిరక్షణ సమితి ఫిర్యాదు చేసింది.
- హంటర్‌రోడ్డులోని భద్రకాళిబండ్ ప్రాంతంలో రోడ్లపైన కార్లు, బైకుల పార్కింగ్‌తో ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.
- రంగంపేట నుంచి భద్రకాళి దేవాలయానికి వెళ్లే మార్గంలో నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని రంగంపేట కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.

ప్రారంభానికి సీబీసీ ముస్తాబు

● సుమారు రూ.60కోట్లతో ఆధునీకరణ ● నేడు, రేపు చర్చిలో వేడుకలు ● హాజరుకానున్న మంత్రి సురేఖ



ఖిలావరంగల్, సెప్టెంబరు 30: వేల కోట్లతో ఆధునీకరించిన వరంగల్ క్రిస్టియన్‌కాలనీలోని సెంటినరి బాపిస్టు చర్చ్(సీబీసీ) పునఃప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఈమేరకు నేడు, రేపు(అక్టోబరు 1, 2) జరిగే వేడుకలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఒకటిన అటవీ, పర్యాటక, దేవాదాయశాఖా మంత్రి కొండా సురేఖ పాల్గొననున్నట్టు తెలిపారు. చర్చి అభివృద్ధికి గత ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. వీటికి తోడు చర్చి సభ్యులు దాతల నుంచి సుమారు రూ.50 కోట్ల నుంచి రూ.60కోట్లవరకు సేకరించిన నిధులతో చర్చిని అధునాతనంగా తీర్చిదిద్దారు. ఈ చర్చి 131ఏళ్ల చరిత్ర కలిగిన సీబీసీ చర్చ్ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద చర్చిగా గుర్తింపు పొందనుంది. పురాతన చర్చ కావడంతో దానికి పూర్తిగా ఆధునీకరించారు. విశాలమైన ప్రార్థనా మందిరం, పార్థన చేసేందుకు మొదటి, రెండు అంతస్థులుగా నిర్మించారు. సౌండ్, విశాలమైన హాల్, విద్యుత్‌దీపాల వెలుగు, సౌండ్ ప్రూఫ్‌లతో చర్చ్ దేదీప్యమానంగా తీర్చిద్దిద్దారు. ఒకేసారి 10వేల మంది వరకు పార్థన చేసేలా ఆధునీకరించారు. 131ఏళ్ల చరిత్రగల చర్చ్‌కి వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు దేశ, విదేశాల నుంచి క్రైస్తవులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటుంటారు.

సీబీఎస్‌కు 131 ఏళ్ల చరిత్ర

సీబీఎస్‌కు 131 ఏళ్ల చరిత్ర ఉంది. 1893లో కిస్టియన్‌కాలనీలో నిర్మించారు. 1942లో నిజాంపరిపాలనలో ఎనిమిది ఎకరాల్లో చర్చి నిర్మించారు. 1956లో చర్చి పునఃప్రారంభించారు. ప్రస్తుతం చర్చ్‌లో 2,100 మంది సంఘ సభ్యులున్నారు. పిల్లలు, పెద్దలు కలిపి ఐదు వేల వరకు ఉంటారు. నేటి నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాస్టర్ ఆన్ వెస్లీ, రాజమండ్రి, రెవ, డాక్టర్ పాల్సన్ రాజ్, క్రీస్తుజ్యోతి ఫౌండేషన్, కరుణపురం, ప్రవక్తజాన్ ప్రభాహరన్, దుబాయ్,రెవ, డాక్టర్ జి.జె.నిరంజన్, సీనియర్ పాస్టర్ సీటీ సీ హనుమకొండ,రెవ, డాక్టర్ ఎల్, మృత్యుం జయ హైదరాబాద్, పాస్టర్ బి. జెర్మియ ఇమ్మానియేల్ మినిస్ట్రీస్, హైదరాబాద్, వక్తలుగా హాజరకానున్నారు.



ప్రార్ధన ప్రాంతం

ఆధ్యాత్మిక కేంద్రంగా చర్చి: పాస్టర్ పుల్లా జగ్జీవన్‌బాబ్జి



వరంగల్ నగరంలోని 131 సంవత్సరాల చరిత్ర కలిగిన, సీబీసీ చర్చిని ప్రభుత్వంతోపాటు సంఘ సభ్యుల సహకారంతో అత్యాధునిక అన్ని హంగులతో తీర్చిదిద్దాం. చర్చిలో ఒకేసారి పదివేల మంది వరకు ప్రార్థన చేసుకోవచ్చు. చర్చికి దేశవిదేశాల నుంచి పర్వదిన వేలల్లో హాజరవుతుంటారు. చర్చి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

రూ.5లక్షల విరాళం

సెంటినరీ బాప్టిస్టు చర్చి అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకుడు గొపాల నవీన్‌రాజ్, ఆయుూబ్‌లు చర్చి పెద్దలకు రూ.5లక్షలు అంద జేశారు. సోమవారం క్రిస్టియన్ కాలనీ చర్చి సీనియర్ పాస్టర్ పుల్లా జగ్జీ వన్ బాబ్జి, అధ్యక్షుడు పీఆర్ సాల్మన్‌లకు డబ్బులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, కావేటి కవిత, పుర్‌ఖాన్, బస్వ రాజు కుమార్, బాలినే సురేష్, చింతాకుల అనిల్, వెల్పుగొండ సువర్ణ- సురేష్‌పోశాల పద్మ-స్వామి, గుండు చందనపూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి: మేయర్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 30 : గ్రేటర్ వరంగల్ పరిధిలో జరిగే సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో పాటు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రతీ యేడు బతుకమ్మ పండగ జరుపుకుంటారని, వారి సౌకర్యాలకు తగినట్టు ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియా ప్రాంతంలో బతుకమ్మ జరుపుకునే అన్ని చెరువులు, కుంటలతో పాటు బతుకమ్మ ఆట స్థలాలను చదును చేయాలన్నారు. మహిళలు ఆడుకునే బతుకమ్మ ప్రదేశాల్లో గుంతలు పూడ్చి డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. చెరువుల్లో గుర్రపు డెక్కను తొలగించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధిలోని చిన్నవడ్డెపల్లి చెరువు, ఉర్సుగుట్ట, రంగలీల మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగశాయిపేట, ఖిలావరంగ్, బెస్తం చెరువు, మామునూరు పెద్దచెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయిస్తంభాల గుడి, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువులో ఈ నెల 4 వరకు గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనన్ రాజేందర్‌రెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, డీసీలు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, శానిటేషన్, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీ కావ్యకు ప్రసాదం అందిస్తున్న అర్చకులు

భద్రకాళి వేడుకలకు ఎంపీలకు ఆహ్వానం

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 30: భద్రకాళి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, రాజ్యసభ సభ్యుడు వొద్దిరాజు రవి చంద్రలకు హనుమకొండలోని వారివారి స్వగృహంలో ఆహ్వాన పత్రికలను అందించారు. రవిచంద్ర మాట్లాడుతూ అమ్మవారి సేవలో పాత్రులవుతామన్నారు. ఈసారి కూడా హంస వాహనాన్ని దసరా పండుగ రోజున జరిగే తెప్పోత్సవంలో పాల్గొంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శేషు భారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు పాల్గొన్నారు. అలాగే వరంగల్ ఎంజీఎం సెంటర్‌లోని శ్రీ శృంగేరి శంకర మఠం శారదాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా రవిచంద్రకు ప్రధానార్చకులు సంగమేశ్వరజోషి ఆహ్వాన పత్రం అందించారు.

మహిళా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులు



సమావేశంలో మాట్లాడుతున్న సుకన్య

గిర్మాజిపేట, సెప్టెంబరు 30 : సమాజంలో సగభాగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించకుండా పాలకులు మహిళా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్‌డీబ్ల్యూ) కేంద్ర కమిటీ సభ్యురాలు కె.సుకన్య ఆరోపించారు. సోమవారం అండర్‌బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో ఏఐఎఫ్‌డీబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ అధ్యక్షతన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్లీనరీ జరిగింది. ముఖ్యఅతిథి సుకన్య మాట్లాడుతూ మహిళలకు సముచిత స్థానం, గౌరవం కల్పించే దిశలో పాలకులు వైఫ్యలం చెందారన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

రాష్ట్ర కమిటీ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షురాలిగా అంగడి పుష్ప, ప్రధాన కార్యదర్శిగా వంగల రాగసుధ, కోశాధికారిగా తాండ్ర కళావతి, సభ్యులుగా కె.సుకన్య, సైదమ్మ, మాస్ సావిత్రి, కె.సంధ్య, జి.శివానీ, జి.మమత, పి.రమ, ఏ.ప్రేమలత, చంద్రకళ, జ్యోతి రమణ,సుకన్య, విమల, పుష్పలత, అనిత, అమీనా, ఇందిరా, సరోజన ఎన్నికయ్యారు.

దరఖాస్తుల వ్యవహారంపై టెస్కాబ్ చైర్మన్ 'మార్నేని' ఆగ్రహం


'ఆంధ్రజ్యోతి' కథనంపై రవీందర్‌రావు ఆరా

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 30: దర'కాసులు' శీర్షికతో సోమవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై స్పందించిన టెస్కాబ్ (తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కో ఆపరేటివ్ బ్యాంక్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సొసైటీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రైతుల నుంచి డబ్బులు తీసుకోవడంపై వర్ధన్నపేట సీఈవోతోపాటు జిల్లాలోని పలు సొసైటీల సీఈవోలపై గుస్సాగా ఉన్నట్లు సమాచారం. చైర్మన్లతో ఫోన్లలో మాట్లాడి ఇటువంటి వ్యవహారాలు చేస్తే మంచిది కాదని హెచ్చరించినట్టు సమాచారం. కార్యాలయ ఖర్చులు ఉంటే రైతులతో అధికారికంగానే పెట్టించాలే తప్ప, ఇలా తీసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సీఈవోల చేతివాటంపై పాలకవర్గాలు సైతం మండిపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులతోపాటు ఇంటలిజెన్స్ ఆరా తీస్తున్నట్లు సమాచారం.

చేపల ఆరోగ్యంపై అవగాహన

శంభునిపేట, సెప్టెంబరు 30:చేపల ఆరోగ్యం, వ్యాధులు, వాటి నివారణపై రైతులు అవగాహన పెంచుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.రాజన్న అన్నారు. మామునూరులోని కేవీకేలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో చేపల వ్యాధుల నిర్ధారణ, ఆరోగ్యం అంశంపై ఐదు రోజుల శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బి.రవీందర్, జి.గణేష్, సీహెచ్ సౌమ్య, రాజు, శశాంక్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థికి ట్రస్మా, నిసా మద్దతు



శంభునిపేట, సెప్టెంబరు 30: పట్టభద్రుల ఎమ్మెల్సీ(మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్) ఎన్నికల్లో పోటీ చేస్తున్న ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్‌రావుకు నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్ (నిసా), వడుప్సాలు తమ మద్దతును ప్రకటించాయి. సోమవారం రంగశాయిపేటలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో నిస్సా జాతీయ ఉపాధ్యక్షులు జె.ఎస్.పరంజ్యోతి, వడుప్సా జిల్లా అధ్యక్షుడు అంకటి వీరస్వామిలు మద్దతు తెలపుతూ ధ్రువీకరణ పత్రాన్ని శేఖర్‌రావుకు అందించారు. కార్యక్రమంలో వడుప్సా సలహాదారుడు ఎస్.వెంకటేశ్వర్‌రావు, వడుప్సా, నిసా కమిటీల నాయకులు టి.బుచ్చిబాబు, ఆడెపు శ్యామ్, బిల్లా రవి, ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, శంకర్, సతీష్, వెంకటరాజం, ముక్కెర రవీందర్, కూచన క్రాంతి కుమార్ పంచకం నర్సయ్య, సతీష్‌మూర్తి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న కమిటీ సభ్యులు

'చెరువు కలుషితం కాకుండా చూడాలి'

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 30: స్వచ్ఛమైన నీటిలో కళకళలాడే చెరువు కోళ్ల పరిశ్రమ వ్యర్థాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందని, చెరువునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంచినీటి చెరువు పరిరక్షణ ఉద్యమంలో భాగంగా చలో కలెక్టరేట్‌ను సోమవారం నిర్వహించారు. కోళ్ల పరిశ్రమను మూసివేసి మంచినీటి చెరువును కాపాడాలనే డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాయపర్తి మండల కేంద్రంలోని మంచినీళ్ల చెరువు సమీపంలో శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ (కోళ్ల పరిశ్రమ) ఏర్పాటు చేయడం మూలంగా కాలుష్యం వ్యాపించి రోగాల బారిన పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో ఐత రాంచందర్, రావుల భాస్కర్, పాల్వంచ కోటేశ్వర్, మాచర్ల పరమేశ్వర్, ముద్రబోయిన సుధాకర్, కల్యాణ్, బండారి అశోక్, మచ్చ నీలయ్య, ఉబ్బని సింహాద్రి, శశికుమార్, సందీప్, ప్రవీణ్, ఐత రాజు, ఐత మల్లేశ్ పాల్గొన్నారు.

బిస్కెట్ ఆశచూపి.. బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం

● పట్టుకుని దేహశుద్ధి చేసిన స్థానికులు ● పోక్సో కేసు నమోదు

ఖానాపురం, సెప్టెంబరు 30: ఇంటి వద్ద ఆడుకుంటున్న ఓ ఎనిమిదేళ్ల బాలికకు బిస్కెట్లు ఇస్తానని ఆశచూపి పాఠశాలలోకి తీసుకెళ్లిన ఓ వృద్ధుడు ఆమెపై అత్యాచారయత్నం చేసిన ఘటన ఖానాపురం మండలంలో ఆదివారం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి ఎస్సై రఘుపతి, స్థానికులు తెలిపిన వివరాలివీ. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలిక ఆదివారం తన ఇంటి వద్ద ఆడుకుంటోంది.ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రాములు(65) బిస్కెట్ ఇస్తానని ఆశచూపి ఆ బాలికను సమీపంలోని పాఠశాలలోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేశాడు. బాలికను తీసుకెళుతుండటాన్ని గమనించిన చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో స్థానికులు పాఠశాల వద్దకు వచ్చి రాములును పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాలిక తండ్రి ఆదివారం రాత్రి తమకు ఇచ్చిన ఫిర్యాదుతో రాములుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. సోమవారం సీఐ సాయిరమణ, ఎస్సై రఘుపతి ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపారు.

నగరంలో చైన్‌స్నాచింగ్



బైకుపై వెళుతున్న అనుమానితులు

మట్టెవాడ, సెప్టెంబరు 30: నగరంలో సోమవారం చైన్‌స్నాచింగ్ జరిగింది. మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి కథనం ప్రకారం. స్వప్న భద్రకాళి ఆలయ రోడ్డులో పూల వ్యాపారం నిర్వహిస్తోంది. సాయంత్రం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి రోల్డ్‌గోల్డ్ చైన్‌ను అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. చైన్‌స్నాచర్లు హనుమకొండ కాపువాడ రోడ్డు నుంచి భద్రకాళి గుడి రోడ్డు వైపు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. నిందితులు ముఖానికి మాస్కు, నల్ల టోపీలు, షూస్ ధరించారు. చైన్‌స్నాచింగ్ ఘటన జరిగిన వెంటనే పోలీసులు ఆ ప్రాంత సీసీ పుటేజీలను పరిశీలించారు. బతుకమ్మ ఉత్సవాల ప్రారంభానికి రెండు రోజుల ముందే చైన్‌స్నాచింగ్ చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

దొంగలున్నారు జాగ్రత్త..

వరంగల్ చౌరస్తా, సెప్టెంబరు 30: బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రజలు వారి బంధువుల ఇంటికి వెళ్లేటప్పుడు ఇంట్లో ఎటువంటి విలువైన వస్తువులు, నగలు, డబ్బు పెట్టుకూడదని ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పండుగల సందర్భంగా రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలో వేచి ఉన్నప్పుడు మీనగలు, పర్సులు జాగ్రత్తగా ఉంచుకోవాలని పిక్ ప్యాకెట్ దొంగలు ఉంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ఒంటరిగా కాలనీలలో నడుచుకుంటూ వెళ్లేటప్పుడు చైన్స్ స్నాచర్స్ దొంగలు దొంగతనం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

నేడు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణపై సదస్సు

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 30: ప్రభుత్వ భూముల లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు (మంగళవారం) ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు తెలిపారు. వరంగల్ నగరంలోని పోచమ్మమైదాన్ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సదస్సు ఏర్పాట్లను సోమవారం సీపీఐ నాయకులు పరిశీలించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవనున్నారని, గుడిసెవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రమేష్, షేక్ బాషుమియా, పి.ప్రసాద్, బద్రి, శరత్ పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

వరంగల్ ఎంఈవోను కలిసిన వడుప్సా నేతలు



ఎంఈవో అశోక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 30: వరంగల్ మండల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన గంప అశోక్‌ను సోమవారం వడుప్సా (ట్రస్మా) వరంగల్ డివిజన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారుడు భూపాల్‌రావు, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య, కార్యదర్శి జన్ను విలియమ్స్, సుధీర్, యాదా విద్యాసాగర్, గుమ్మడవెల్లి సురేష్, లియాఖత్‌అలీ, రాజు, నజీర్, ఉస్మాన్, ఖలీల్, వెంకటేశ్వరరెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, సమీర్, మురళీ, గౌస్ పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL మంగళవారం 1 అక్టోబరు 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

దరఖాస్తుల వ్యవహారంపై
టెస్కాబ్ చైర్మన్ ఆగ్రహం

ఆంధ్రజ్యోతి కథనంపై మార్నేని ఆరా

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 30: దరకాసులు' శీర్షికతో సోమవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై స్పందించిన టెస్కాబ్ (తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కోఆపరేటివ్ బ్యాంక్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సొసైటీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రైతుల నుంచి డబ్బులు తీసు కోవడంపై వర్ధన్నపేట సీఈవోతో పాటు జిల్లాలోని పలు సొసైటీల సీఈవోలపై గుస్సాగా ఉన్నట్లు సమాచారం. చైర్మన్లతో ఫోన్లలో మాట్లాడి ఇటువంటి వ్యవహారాలు చేస్తే మంచిది కాదని హెచ్చరించినట్లు సమాచారం. కార్యాలయ ఖర్చులు ఉంటే రైతులతో అధికారికంగానే పెట్టించాలే తప్ప, ఇలా తీసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సీఈవోల చేతివాటంపై పాలకవర్గాలు సైతం మండిపడుతున్నట్లు తెలుస్తోంది. కాగా రైతుల నుంచి సొసైటీల సీఈవోలు వసూళ్లు చేస్తున్న అంశంపై జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఇంటలిజెన్స్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఆంధ్ర జ్యోతి కథనంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎమ్మెల్యే మాధవరెడ్డి ▸▸ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ఖానాపురం, సెప్టెంబరు 30: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వి. సుబ్బారావు ఉచితంగా అందించిన రూ.2లక్షల విలువైన స్టడీ మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. గతంలో ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండలో మోడల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాలల ఏర్పాటుకు తాను ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, వెంకటప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజు క్షమాపణ చెప్పాలి

మాదిగ జేఏసీ డిమాండ్

వర్ధన్నపేట, సెప్టెంబరు 30 : మాదిగ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేగాక ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ కుట్రలు చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో వర్ధన్నపేటలో ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సోమవారం పట్టణ కేంద్రంలో బస్టాండ్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ ప్రతినిధులు మిద్దెపాక రవీందర్, తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే దళితజాతికే వ్యతిరేకన్నారు. పార్టీకి నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆయనను కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసనలో బీజేపీ, టీడీపీ, ఆరెస్పీ, డీఎస్పీ నాయకులు కొండేటి సత్యం, చాడ మరియా సురేఖ, జక్కి శ్రీకాంత్, వల్లందాసు కుమార్, మల్లెపాక చంద్రమౌళి, కేడల శివప్రసాద్, మాజీ సర్పంచ్ జన్ను రాములు, జేఏసీ నాయకులు జన్ను రాజు, కంజర్ల రవికుమార్, కంజర్ల మహేష్, మునిగాల రాములు, చిన్నపల్లి శంకర్, మరుపట్ల సురేష్, బొట్ల భాస్కర్, బర్ల సహదేవ్, దుబ్బ యాకయ్య, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పూజారి సుదర్శనాచార్యుడికి సన్మానం

సంగెం, సెప్టెంబరు 30: ఇటీవల టీటీడీలోని ప్రధాన అర్చకుడు డాక్టరేట్, స్వర్ణకంకణం పొందిన సుదర్శనాచార్యులను గ్రామస్థులు సన్మానించారు. సోమవారం గ్రామంలోని భవానీశంకర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చింతలపల్లికి చెందిన ఊకల్ నాగేంద్రస్వామి ఆలయ పూజారి సుదర్శనాచార్యులను గజమాలతో సత్కరించారు. సుదర్శనాచార్యులు మాట్లాడుతూ టీటీడీ దేవస్థానంలో అక్కడి దేవస్థాన అర్చకుల చేతుల మీదుగా డాక్టరేట్, స్వర్ణకంకణం అందుకోవడం గొప్ప అనుభూతి అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఇండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పీ సతీష్, సభ్యులు దుడ్డె సుధాకర్, కోల రవీందర్‌రాజు, దాసరి కృష్ణనర్సయ్య, మాజీ సర్పంచ్ రవికుమార్, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ కే శ్రీనివాస్, లాయర్ తీగల రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.



ఆలయంలో పూజారి సుదర్శనాచార్యులను సన్మానిస్తున్న గ్రామస్థులు

అధికారులతోనే రుణమాఫీకి ఆటంకం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

గీసుగొండ, సెప్టెంబరు 30: సహకార సంఘాల అధికారుల నిర్లక్ష్యంతోనే రైతు రుణమాఫీకి ఆటంకంగా మారిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఊకల్ రైతుసేవా సహకార సంఘం మహజన సభ సోమవారం జరిగింది. ఎమ్మెల్యే 15 రోజుల్లో సహకార బ్యాంకు, సహకారం సంఘం అధికారులతో సమావేశం నిర్వహించి అర్హులకు రుణమాఫీ జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొమ్మాల రమేష్, డైరెక్టర్‌లు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

● ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ రక్షిత మంచినీటి సరాఫరా సహాయకులు శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి పాల్గొన్నారు. ప్రజలకు సురక్షిత మంచి నీరు అందించాలన్నారు. మిషన్ భగీరథ నీరును సకాలంలో ప్రజలకు అందించాలని, నిర్లక్ష్యం వహించే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంప్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దిన్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● సంగెం: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అకాంక్షించారు. సోమవారం మండలకేంద్రంలో శాంతి మండల సమైక్య మహిళా ప్రగతి భవనంలో నిర్వహించిన వార్షిక మహసభలో పాల్గొన్నారు. అంతకు ముందు మండలకేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వేదవతి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో కొమురయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈ రాజు, ఏపీఎం కిషన్, మహిళా మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సంగెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నేటి ఓటమే రేపటి గెలుపునకు నాంది

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 30 : క్రీడల్లో నేటి ఓటమే రేపటి గెలుపునకు నాంది అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని కట్య్రాలలో ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి అండర్-14, 17 క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాల ఆధ్వర్యంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడం గర్వించదగిన విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తోందని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి మన నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. కల్లెడకు చెందిన దీప్తి అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికే గర్వ కారణంగా నిలిచిందన్నారు. దీప్తి స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈవో శ్రీధర్, ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ సెక్రటరీ సోమన్న, పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రఘువీర్, నాయకులు మహ్మద్ అన్వర్, గుజ్జ రవీందర్‌రెడ్డి, అక్బర్, మైస సురేష్, సిలివేరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు 144 మంది ఎంపిక

జోనల్ స్థాయి క్రీడల్లో 900 మంది విద్యార్థులు పాల్గొనగా 72 మంది బాలబాలికలు, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జోనల్ సెక్రటరీ సోమన్న వెల్లడించారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

నెక్కొండ, సెప్టెంబరు 30 : 11వ వార్డులో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు కొందరు చేసిన ఆరోపణలు అవాస్తవమని యాదవ పరపతి సంఘం సభ్యులు సోమవారం తెలిపారు. ఆ స్థలాన్ని రాయగిరి సుమలత వద్ద 80 గజాలు కొనుగోలు చేసి నర్సంపేటలో రిజిస్ట్రేషన్ చేయించామని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. ఈ విషయంపై రికార్డులు పరిశీలించి రెండు రోజుల్లో పూర్తి వివరాలు తెలుతామని ఆర్‌ఐ నరేందర్, కార్యదర్శి సదానందం చెప్పారు.

విద్యా సామర్థ్యాలను పెంచాలి

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్‌తేజ

గీసుగొండ, సెప్టెంబరు 30: విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంచాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్‌తేజ అన్నారు. వంచనగిరి మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికావిద్యాలయం, శాయంపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(నాస్) మోడల్ పరీక్షలను, ఉపాధ్యాయ, విద్యార్థుల రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ డిసెంబరు 4 దేశవ్యాప్తంగా నాస్ ఫైనల్ టెస్ట్ ఉంటుందన్నారు. దానికి అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంట నిర్వాహకులు మెను ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, హెచ్‌ఎంలు సంపత్‌రావు, రాజేశ్వరీ, ఎస్‌వో హిమబిందు పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేయొద్దు

చెన్నారావుపేట, సెప్టెంబరు 30: ఉపాధ్యాయులు తమ విధులను నిర్లక్ష్యం చేయొద్దని ఎంఈవో సరళ అన్నారు. సోమవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని యూ డైస్ ఫార్మాట్‌ను ఎంఆర్‌సీ కార్యాలయంలో అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్‌రావు, నర్సింహారెడ్డి, కుమారస్వామి, శ్రవణ్, రవిందర్, యాకుబ్, శేఖర్, బాబు, సీఆర్‌పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

చెన్నారావుపేట, సెప్టెంబరు 30: మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యంను కల్పించాలని మాజీ ఎంపీటీసీ రమాబాయి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట డీఎంకు వినతి పత్రంను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మోహన్‌దాసు, సుఖ్యానాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయికి ఎంపిక

నెక్కొండ, సెప్టెంబరు 30 : తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో 19 మంది జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వి. మమత, పీఈటీ కమలకుమారి సోమవారం తెలిపారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మల్లంపల్లి విద్యార్థులు

దుగ్గొండి, సెప్టెంబరు 30 : మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన రెజ్లింగ్ క్రీడల్లో అండర్ - 14, 17 విభాగంలో నలుగురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులు అక్షిత, మీనాక్షి, సిరి, అంజలి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా రెజ్లింగ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రత్యేక అధికారి మంజుల సోమవారం తెలిపారు.

అక్టోబరు 3, 4, 5 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో జరిగే రెజ్లింగ్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని ప్రత్యేక అధికారి మంజుల వెల్లడించారు. ఈ సందర్భంగా పీఈటీ లావణ్యను ప్రత్యేక అధికారి మంజుల అభినందించారు.

ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 30 : పారిశుధ్య కార్మికులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఐ. ప్రకాశ్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆరోగ్య పరీక్షలు తరుచూ చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, భాంజిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్, వైద్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

వర్ధన్నపేట రూరల్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మండలంలోని దమ్మన్నపేట, రామవరం, దివిటిపెల్లి, బండౌతపురం, ఇల్లంద గ్రామాల్లో గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో ధనలక్ష్మి పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీలు రామారావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువును కాపాడాలి

కలెక్టర్ సత్య శారదకు గ్రామస్థుల వినతి

రాయపర్తి, సెప్టెంబరు 30 : రాయపర్తిలోని తాగునీటి చెరువును కాపాడాలని కోరుతూ సోమవారం కలెక్టర్ సత్య శారదకు రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌లో సత్యనారాయణ స్వామి ఫౌల్ట్రీ ఫారంను మూసివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కోళ్లఫారం నుంచి వచ్చే వ్యర్థాలతో గ్రామస్థులు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు తెలుసుకుని గ్రామస్థులకు న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు రావుల భాస్కర్‌రావు, మాచర్ల పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న రాయపర్తి గ్రామస్థులు

మాముళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

వర్ధన్నపేట : మామూళ్ల మత్తులో గంజాయి స్మగ్లర్లతో ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కయ్యారని వారిపై చర్యలు తీసుకోవాలని మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ధన్నపేటలో వారు మాట్లాడారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయని మండిపడ్డారు. మద్యం అర్ధరాత్రి సైతం అందుబాటులో ఉండడంతో యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని 15 వైన్‌షాపులు ఉండగా వాటి ఆధ్వర్యంలో వీధికో బెల్టుషాపు ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లో నడుస్తుందన్నారు. గ్రామాల్లో యువకులు ప్రశ్నించినా, ఫిర్యాదుచేసినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతీనెలా రూ.4.5 లక్షల వరకు వైన్‌షాపుల నుంచి మామూళ్లు అందుతున్నాయని ఆరోపించారు. వర్ధన్నపేట పట్టణంలో గుడుంబా ఏరులై పారుతుందన్నారు. ఎక్సైజ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే గుడుంబా విక్రయ కేంద్రాలున్నా అటువైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. జిల్లా అధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం నాయకులు మరుపట్ల అంజయ్య, ఎలికట్టె ప్రభాకర్, గద్దల కుమార్ తదితరులు ఉన్నారు.

బిస్కెట్ ఆశచూపి..
బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం

▸▸ పట్టుకుని దేహశుద్ధి చేసిన స్థానికులు ▸▸ పోక్సో కేసు నమోదు

ఖానాపురం, సెప్టెంబరు 30: ఇంటి వద్ద ఆడుకుంటున్న ఓ ఎనిమిదేళ్ల బాలికకు బిస్కెట్లు ఇస్తానని ఆశచూపి పాఠశాలలోకి తీసుకెళ్లిన ఓ వృద్ధుడు ఆమెపై అత్యాచారయత్నం చేసిన సంఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో ఆదివారం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి ఎస్సై రఘుపతి, స్థానికులు తెలిపిన వివరాలివీ. ఖానాపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలిక ఆదివారం తన ఇంటి వద్ద ఆడుకుంటోంది.ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన 65ఏళ్ల రాములు బిస్కెట్ ఇస్తానని ఆశచూపి ఆ బాలికను సమీపంలోని పాఠశాలలోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేశాడు. కానీ అతడు బాలికను పాఠశాలలోకి తీసుకెళ్తుండటాన్ని చుట్టుపక్కల వారు గమనించారు. స్థానికులు పాఠశాల వద్దకు వచ్చి రాములును పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాలిక తండ్రి ఆదివారం రాత్రి తమకు ఇచ్చిన ఫిర్యాదుతో రాములుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. కాగా సోమవారం సీఐ సాయిరమణ, ఎస్సై రఘుపతి ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపారు.

ఉద్యమకారుల సదస్సును జయప్రదం చేయాలి

టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్

నర్సంపేట, సెప్టెంబరు 30 : పట్టణంలోని సిటిజన్స్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 6న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ కోరారు. ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 736 రోజులు దీక్షలు చేపట్టామన్నారు. ఈ దీక్షలకు అన్నికుల సంఘాలు, ప్రజలు దీక్షలకు సంఘీభావం తెలిపారన్నారు. 6న నిర్వహిస్తున్న సదస్సుకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్కె జావిద్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గురిజాల గ్రామ అధ్యక్షుడిగా నర్సయ్య



నర్సంపేట టౌన్, సెప్టెంబరు 30 : నర్సంపేట మండలంలోని కాంగ్రెస్ గురిజాల గ్రామ అధ్యక్షుడిగా సిరిపురం నర్సయ్యను సోమవారం మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గజ్జి రాజు, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారి ఆత్మహత్య

నెక్కొండ, సెప్టెంబరు 30 : మండల కేంద్రానికి చెందిన ఆటోమొబైల్ వ్యాపారి కందికట్ల శ్రీనివాస్ (47) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మహేందర్ సోమవారం తెలిపారు. వ్యాపారంలో తీవ్ర నష్టాలు జరగడంతో అప్పులు, ఈఎంఐలు కట్టలేక గడ్డిమందు తాగాడు. చికిత్స కోసం నెక్కొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. శ్రీనివాస్ భార్య గీత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. శ్రీనివాస్ దంపతులకు ఇద్దరు కుమారులు చంద్రశేఖర్, సాయిచరణ్ ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

నెక్కొండ, సెప్టెంబరు 30 : మండలంలోని బంజరుపల్లి సమీపంలో ఆటోలో తరలిస్తున్న మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేందర్ సోమవారం తెలిపారు. గూడూరు మండలం గాజులగట్టు శివారు సోమలతండాకు చెందిన నిందితుడు వాంకుడోత్ అజయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, సెప్టెంబరు 30 : టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలోని పాఠశాలలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కత్తి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎడవెల్లి రాజిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా కనుకుల భారతి, ఉపాధ్యక్షుడిగా కోడెపాక శంకరయ్య కోశాధికారిగా నల్లెల యాదగిరి ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ రాష్ట్ర కమిటీ బాధ్యురాలు మార్త అన్నాదేవి, జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, బుచ్చన్న, సంతోష్ పాల్గొన్నారు.



కుమారస్వామి, రాజిరెడ్డి

సీనియర్ సిటిజన్లకు సన్మానం

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 30 : అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ రమణమూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సలహాలు, సూచనలు, అనుభవాలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. వృద్ధులను గౌరవించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నల్లా మనోహర్‌రెడ్డి, గండి లింగయ్యగౌడ్, భద్రయ్య, ఐలుమల్లు తదితరులు పాల్గొన్నారు.

మంచి పనులతోనే తగిన గుర్తింపు

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 30 : మంచి పని విధానంతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని నర్సంపేట ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని ముత్యాలమ్మతండా ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసిన ఎం. వెంకటస్వామి పదవీ విరమణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పనిచేసే తీరుతోనే గ్రామస్తుల ఆదరాభిమానాలను పొందుతారన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పదవీ విరమణ పొందిన వెంకటస్వామి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రమాదేవి, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, డీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు గుంటి రాంచందర్, ఎస్.కె. సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కవేడు, గొర్రెకుంటలో కార్డన్‌సెర్చ్

రాయపర్తి, సెప్టెంబరు 30 : మండలంలోని పెర్కవేడులో పోలీసులు సోమవారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో డివిజన్ పోలీసులు తనిఖీ చేశారు. సరైన పత్రాలు వాహనాలు, బెల్టు షాపుల్లో అక్రమ మద్యం, బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ వాహనదారులు మద్యం మత్తులో డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐలు శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రసన్న కుమార్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

● గీసుగొండ : గొర్రెకుంటలో సోమవారం రాత్రి మామునూరు ఏసీపీ తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న రాతిపెల్లి సాగర్, నేముల నరసింహస్వామి, పొగాకు సమ్మయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.24,500 విలువ చేసే మద్యం, గుట్కా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని 25 వాహనాలకు జరిమానాలు విధించి, 5 వాహనాలను స్వాధీనం పరుచుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఐలు రాజగోపాల్‌గౌడ్, రవికుమార్, రాఘవేందర్, ఎస్‌ఐలు జానీపాషా, కుమార్, ప్రవీణ్‌కుమార్, శ్రీను, కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.



పెర్కవేడులో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఏసీపీ అంబటి నర్సయ్య